06ATP27_06ATP27.qxd 19-06-2025 PM 10:32 Page 1



# రెండో విడత కౌన్సిలింగ్‌కు జూలై 17లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

-ఉరవకొండ ప్రభుత్వ ఐటీఐ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కె.మహబూబి

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో (ఐటీఐ) 2025 విద్యా సంవత్సరానికి మోదటి విడతలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం వివిధట్రేడ్లలో ప్రవేశం కోసం దరఖాస్తులను ఆహ్వానించడం జరిగిందని విద్యార్థులు జూలై 15వతేదీలోగా ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐటిఐ.ఎపి.జిఒవి.ఇన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కె.మహబూబి తెలిపారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థి జూలై 16వ తేదీలోపు ఐటీఐ కళాశాలలో తమ సర్టిఫికేట్లను తప్పక వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. జూలై 21న ఉదయం 10.30 గంటలకు ఉరవకొండ పట్టణంలోని గాంధీ బజార్‌లోగల ఐటీఐభవనంలో అడ్మిషన్ కౌన్సిలింగ్ ప్రారంభమవుతుందన్నారు. సర్టిఫికేట్లు వెరిఫికేషన్ పూర్తీఅయిన విద్యార్థులు మాత్రమేఒరిజినల్ సర్టిఫికేట్లతో కౌన్సిలింగ్‌కు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు మోబైల్ నంబర్లు 99851 46746, 99493 61066కు సంప్రదించాలని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కె.మహబూబి సూచించారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

-చిన్నముష్టూరు సమీపంలో 42వ నంబర్ జాతీయ రహదారిలో ఘటన

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త



గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

ఉరవకొండ మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామం సమీపంలో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి 133/32కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గురువారం తెల్లవారు జామున 4.30 గంటల సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని 55 నుంచి 60 సంవత్సరాల మధ్య వయసుగల వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఆయన ప్రధాన రహదారి గుండా నడుచుకొంటూ వస్తున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొనడంతో తలపగిలిపోయి అతను అక్కడిక్కడే మృతి చెందాడు. ఆ సమయంలో అటుగా వెళుతున్న వ్యక్తి ఒకరు ఘటన విషయమై 100కు ఫోన్‌చేసి పోలీసులకు సమాచారం అందించడంతో ఉరవకొండ యుపీఎస్ పోలీసులు అక్కడికి చేరుకొని మృతుడితోపాటు అతన్ని ఢీకొని వెళ్లిన వాహనం ఆచూకీ కోసం చుట్టుప్రక్కల విచారించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి.జనార్ధననాయుడు మాట్లాడుతూ మృతుని ఒంటిపై బ్లూ కలర్ ఫుల్ షర్టు, బ్లూ కలర్ గీతల ప్యాంటు, బ్లూ కలర్ కట్ బనియన్, లెదర్ చెప్పులు ధరించి ఉన్నాడని అతను ధరించిన షర్ట్ కాలర్‌పై డ్రిఫ్ట్ ఉడ్ అని బ్యాడ్జీ ఉందన్నారు. అతని ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ఉరవకొండ సీఐ మొబైల్ నంబర్ 94901 08514, ఎస్ఐ మొబైల్ నంబర్ 94407 40876కు సమాచారం అందించాలన్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## విద్యార్థులకు స్కూల్ కిట్ల పంపిణీ



కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

రామగిరి, జూన్ 19 ప్రభాతవార్త

రామగిరి మండలం కొత్త గెరి ప్రైమరీ స్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర స్కూల్ పిల్లలకు కిట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, స్కూల్ కమిటీ చైర్మన్ జి.లక్ష్మి, మండల తెలుగు యువత అధ్యక్షులు లింగ శ్రీధర్ నాయుడు, వైస్ చైర్మన్ చెరుకూరి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకట రాముడు, నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు, చిగిచర్ల రమణ, బుడ్డారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది,

## చిన్నారికి సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న దృశ్యం

రామగిరి, జూన్ 19 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన వడ్డె పూజ అనే చిన్నారికి రూ.1.13లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన తహశీల్దారు

రామగిరి, జూన్ 19 ప్రభాతవార్త



ఎమ్మెల్యేను కలిసిన నూతన తహశీల్దారు దృశ్యం

రామగిరి మండల రెవెన్యూ అధికారిగా నియమింపబడిన బి.రవి వారి సిబ్బందితోపాటు వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అవినీతికి తావులేకుండా ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఆదేశించారు.

## అబ్జర్వర్‌ను కలిసిన హిందూపురం టిడిపి నాయకులు

అగళి, జూన్ 19 ప్రభాతవార్త



మార్కెట్‌యార్డు చైర్మన్, జడ్పిటిసి తదితరులను కలిసిన హిందూపురం నాయకులు

అగళి జడ్పిటిసి ఉమేష్‌ను హిందూపురం టౌన్ తెలుగు దేశం పార్టీ అబ్జర్వర్‌గా తెలుగు దేశం అధిష్టానం నియమించింది. అందులో భాగంగా జడ్పిటిసి, హిందూపురం టౌన్ టిడిపి కార్యాలయానికి వెళ్లగా హిందూపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు సంస్థాగత ఎన్నికలపై చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ గురుమూర్తి, కన్వీనర్ కుమారస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు తిప్పేస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శిల్పా కెంచు యాదవ్, జయరామ్, రాజ్‌గోపాల్ తదితరులు ఉన్నారు.

# కూటమి నేతలు ఒకరిపై ఒకరు దాడి

- ఒకరికి తీవ్ర గాయాలు.. ఇద్దరికి స్వల్ప గాయాలు

చెన్నేకొత్తపల్లి, జూన్ 19 ప్రభాతవార్త





ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూటమి నేతల దృశ్యాలు

మండల కేంద్రం సమీపంలో ఒక దాబాలో కూటమి నేతలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా ఒకరికి తీవ్ర గాయాలు కాగా, ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివల మేరకు.. చిగిచెర్ల గ్రామానికి చెందిన బిజెపి నేత అరవింద్‌రెడ్డి అతని మిత్రులతో కలిసి పెనుకొండ నుంచి వస్తూ ఒక దాబాలో టీ తాగుతుండగా, అదే దాబాలో ద్యామాజి పల్లికి చెందిన ఖాసింవలి, నాగరాజు టీ తాగుతున్నారు. వీరిరువురు పరిటాల శ్రీరామ్ గురించి చర్చించుకును చుండగా అరవింద్‌రెడ్డి(బిజెపి నేత) పరిటాల శ్రీరామ్ గురించి మా ముందు మాట్లాడకూడదురా అంటూ అరవిందరెడ్డి అన్నాడని, గొడవ పడటంతో వీరు కూడా గొడవ పడ్డారు. అప్పుడు అరవింద్‌రెడ్డి దాబాలోని కిచెన్ రూమ్‌లోకి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి దాడి చేశారని, దీంతో వారు సైతం ప్రతిదాడి చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడిలో అరవింద్‌రెడ్డికి తీవ్రంగా గాయాలవడంతో వెంటనే అతన్ని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం పావని ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ ఘర్షణలో కాశీం వలి, నాగరాజులు సైతం గాయపడటంతో వారిని సైతం అనంతపురం సవేరా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎఫ్ఆర్‌సిఏని పునరుద్ధరించండి

ఆర్డిటి సంస్థ ను కాపాడుకుందాం

నిస్వార్థ సేవకుడు ఫాదర్ ఫెర్రర్ కి ఘన నివాళులు

కొత్తచెరువు, జూన్ 19 ప్రభాతవార్త



ఎఫ్ఆర్‌సిఏనీ పునరుద్ధరించాలని మానవహారం ఏర్పాటు దృశ్యం

కరువు జిల్లాలో బడుగు, బలహీన వర్గాల కోసం నిస్వార్థ సేవకుడుగా మన్ననలు పొందిన ఆర్డీటి సేవా సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 18వ వర్ధంతి సందర్భంగా ఏరియా టీమ్ లీడర్ సంజీవరెడ్డి సిబ్బంది తదితరులు ఆయన చిత్రపటం ఉంచి ఘన నివాళులర్పించారు. మండల కేంద్రమైన కొత్తచెరువు లో నెహ్రూ సర్కిల్ నందు (FCRA)ఎఫ్ఆర్‌సిఏని పునరుద్ధరించుకుందాం, ఆర్డిటిని కాపాడు కుందాం అని శాంతియుతంగా మానవహారం నిర్వహించడం జరిగింది. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు .పరులు కోసం నిస్వార్థ సేవలు అందిస్తున్న ఆలోచనలను ఆదరణలో చూపిన దయామయుడుగా కీర్తించారు. జిల్లాలో మూడు అదునాతన ఆసుపత్రులను నిర్మించి అన్ని వర్గాల ప్రజలు కి వైద్యసేవలు అందించడం, ఎంతోమంది నిరుపేదలకు ఉచిత విద్య అందించారు వేలమంది నిరుపేదలకు సొంతింటి కలనునెరవేర్చారు. జిల్లాకేంద్రంలో కుటుంబనియంత్రణ ఆసుపత్రి ఏర్పాటు, బత్తలపల్లిలో ఎయిడ్స్ రోగులకు ఆసుపత్రి ఏర్పాటు మహిళలకు, మానసిక వికలాంగులకు,తదితరులకు అన్నివిధాలా ఆదుకుంటున్నట్లు వివరించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సమస్త సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



సేవ్ ఆర్‌డిటి అంటూ ఇంచార్జ్ తాసిల్దార్‌కి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదంలో కాళ్లు పోయి, జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్య

ధర్మవరం, జూన్ 19(ప్రభాతవార్త)

పట్టణంలోని పీఆర్ వీధికి చెందిన మాధవి. అలియాస్ జ్యోతి జీవితంపై విరక్తి చెంది క్రిమిసంహారిక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. వన్టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపిన వివరాల మేరకు...స్థానిక పీఆర్టీ వీధికి చెందిన మాధవి రెండేళ్ల క్రితం రోడ్డుప్రమాదంలో కాళ్లువిరిగి నడవలేని పరిస్థితిలో ఉంది. ఎన్నో రకాలుగా నడవడానికి ప్రయత్నాలు చేసినా సఫలం కాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై బుధవారం సాయంత్రం క్రిమిసంహారిక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులుప్రథమ చికిత్సలు చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ గురువారం మృతిచెందినట్టు సీఐ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## నేడు సాధారణ సర్వసభ్య సమావేశం

గుడిబండ జూన్ 19 ప్రభాతవార్త



ఎంపిడిఓ కేశవరెడ్డి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కేశవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు శుక్రవారం జరిగే సాధారణ సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.అలాగే అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## భర్త వేధింపులు తాలలేక పోలీసులకు ఫిర్యాదు చేసిన వివాహిత.

కేసు నమోదు చేసిన టూ టౌన్ పోలీసులు.

ధర్మవరం, జూన్ 19(ప్రభాతవార్త)

పట్టణానికి చెందిన వివాహిత తనను భర్త కుమార్ తరచూ వేధిస్తున్నాడంటూ భార్య కుంచపు మాధవి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు...దుర్గానగర్ కు చెందిన కుమార్ అదే ప్రాంతంలోచంద్రకళ అనే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని భార్యమాధవిని తరచూ వేధింపులకు గురిచేసేవాడని. దీంతో ఆ వేధింపులను భరించలేక గురువారం ఆమె టూటౌన్ పోలీసులుకు పిర్యాదు చేసింది.దీంతో కుమార్ పై కేసు నమోదు చేసినట్టు సీఐరెడ్డెప్ప తెలిపారు.

# నేడు సత్యసాయి వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం.

కొత్తచెరువు జూన్19 ప్రభాతవార్త.

కొత్తచెరువు పట్టణంలో నీ బీసీ కాలనీలో నూతనంగా నిర్మించిన సత్యసాయి వాటర్ ట్యాంకు ను శుక్రవారం ఉదయం 9:30 గంటలకు పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడు తుందని ఎమ్మెల్యే సహాయకులు సంతోష్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## ప్రభుత్వ కళాశాల విద్యార్థి నవరత్న కి ఉచిత ఇంజనీరింగ్ సీటు..

విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్ , కళాశాల బృందం

కొత్తచెరువు జూన్ 19 ప్రభాతవార్త



విద్యార్థి కె. నవరత్న

శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ విద్యార్థి కే.నవరత్న ఇటీవల జరిగిన ఎంసెట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం తో అమరావతి విఐటిలో ఉచిత ఇంజనీరింగ్ సీటు రావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్లత తెలిపారు కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025 సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో కే. నవరత్న ఎంపీసీ గ్రూపులో963 మార్కులు సాధించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల కి చెందిన విద్యార్థికి ఉచిత ఇంజనీరింగ్ సీట్ సాధించడంతో ఆ విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్‌జ్యోతిర్లత అధ్యాపకులు నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందించారు. ఇటీవలే ప్రభుత్వం పంపిణీ చేసిన షైనింగ్ స్టార్ అవార్డుకి కూడా కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఆర్డిటి సంస్థ పేదల పాలిట ఓ వరం

సంస్థను కొనసాగించాలంటూ వికలాంగులు మహిళల ర్యాలీ, మానవహారం

గోరంట్ల, జూన్ 19 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆర్డిటీ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు విద్యార్థులు రైతులు అన్ని వర్గాల కోసం కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవలు అందిస్తూ ప్రతి ఒక్కరికి చేయూతనిస్తోందని ప్రభుత్వాలు కూడా చేయలేని విధంగా అభివృద్ధి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థను నిర్లక్ష్యం ను నిరసిస్తూ గోరంట్ల మండలంలోని మహిళలు,వికలాంగులు పట్టణంలో ఆర్డిటి సంస్థను కాపాడాలని,ఎఫ్ ఆర్ సి నీ కొనసాగించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు, తహసీల్దార్ కార్యాలయం చేరుకొని ర్యాలీ నిర్వహించి,తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఎను వెంటనే రెన్యువల్ చేయాలి

బత్తలపల్లి మండల ప్రజా సంఘాల ర్యాలీ



ఫెర్రర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

బత్తలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త

బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న ఆర్డీటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎఫ్‌సిఆర్ ఏను రెన్యూవల్ చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. గురువారం ఆర్డీటి సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున బత్తలపల్లిలోని ఫెర్రర్ ఘాట్ వద్దకు తరలివచ్చి ఘాట్ వద్ద నివాళులర్పించారు. అనంతరం ఖిఆర్డీటిని కాపాడుకుందాం ఆర్డీటిని రక్షించుకుందాంఖి అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని 40 గ్రామాలకు చెందిన ప్రజలతో కలిసి ప్రజా సంఘాల నాయకులు ఘాట్ వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రామాంజినమ్మకు ఆర్డీటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆర్డీటి సంస్థ గత 50 సంవత్సరాలుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు, బలహీన వర్గాలకు ఎంతో సేవ చేసిందని కొనియాడారు. ఆర్డీటి సంస్థ లేకపోయి ఉంటే ఎంతో మంది నిరుపేదల జీవితాలు వెలుగులోకి వచ్చి ఉండేవి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సిఆర్ లైసెన్సు కొనసాగించాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కమతం కాటమయ్య, ఎస్సీ జనసంఘం నాయకులు రాంప్రసాద్, కుళ్లాయప్ప దళిత హక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షులు కాదు కృష్ణ. బహుజన్ సమాజ్ పార్టీ దర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సారే వినయ్ కుమార్, సీవీటీలు వీరనారప్ప ఆరైన లబ్దిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా మిత్రా కిట్లు పంపిణీ



విద్యార్థులకు కిట్లను అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

వజ్రకరూరు జూన్ 19 ప్రభాతవార్త

మండలంలోని పందికుంట గ్రామంలో గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యానిద్ర కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చిందన్నారు భవిష్యత్తు తరాలకు సంస్కారము నైపుణ్యాలు కలిగినటువంటి భావి పౌరులను అందించాలని ఉద్దేశంతో నాణ్యమైన విద్యను అందిస్తోంది అన్నారు. వారి ఆరోగ్యం కోసం రుచికరమైన మెను అమలుచేస్తూ సన్న బియ్యంతో ఆహారాన్ని అందిస్తోందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని సమాజానికి ఉపయోగపడాలని వారు కోరారు కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చిదంబరం, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులునాయుడు, వెంకటేష్,శ్రీరాములు, భువనేశ్వర్ నాయుడు, సుధాకర్ నాయుడు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రథమ సంవత్సరం కోర్సుల్లో అడ్మిషన్లకు సన్నాహాలు

-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ

ఉరవకొండ పట్టణంలోని న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు కల్గిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికిగాను డిగ్రీ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల కోసం అవసరమైన సన్నాహాలను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి కళాశాలలో అప్లికేషన్లు పొంది అవసరమైన ఒరిజినల్, జిరాక్స్ ధ్రువపత్రాలను అందజేయాలన్నారు. ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాగానే ప్రవేశాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో బీఏ కోర్సులో ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్సు, బీకాం కోర్సులో కంప్యూటర్ అప్లికేషన్, బీకాం జనరల్, బీఎస్సీ కోర్సులో కంప్యూటర్ సైన్సు, కెమిస్ట్రీ, జువాలజీ, ఫిజిక్స్ మ్యాథమెటిక్స్, స్టాటస్టిక్స్ గ్రూపులు ఉన్నాయన్నారు. వీటితోపాటు బీఏ, బీఎస్సీ కోర్సుల్లో రెండు మేజర్ సబ్జెక్టులు ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభమవుతున్నాయన్నారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, అడ్వాన్స్‌డ్ జిమ్, యోగా తరగతులు, కో కరికులర్ ఆక్టివిటీలో భాగంగా చేరవచ్చున్నారు. అధునాతనమైన ల్యాబులు, తరగతిగదుల్లో డిజిటల్ ప్యానల్ నిర్వహించే విధంగావిద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కార్పొరేట్ కళాశాలలకు ధీటుగాఉన్నాయని ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని విద్యార్థులు వారిని సంప్రదించి వివరాలు తెలుసుకొని దరఖాస్తులను అందజేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ సూచించారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంక్షకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్



ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ జగదీష్, గ్రామస్తులు

వజ్రకరూరు జూన్ 19 ప్రభాతవార్త

ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 16వ వర్ధంతిని మండలంలోని చాబాల గ్రామము, మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలు గురించి వక్తలు వివరిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికాంక్షకుడు అని అన్నారు. పేదింటి ఆణిముత్యాలను గుర్తించి, వారిలో ప్రతిభను ప్రోత్సహించి నైపుణ్యాలు నేర్పించి, వారితో సమాజానికి సేవలు అందిస్తున్న మహనీయుడు అని కొనియాడారు. ప్రస్తుతం ఆర్డిటి సంస్థ నిధులు లేక ఇబ్బందులతో కొట్టుమిట్టాడు తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయి అన్నారు.ప్రభుత్వం వెంటనే రెన్యువల్ చేసి సంస్థకు నిధులను సమకూర్చి పేదలకు సహాయ పడేలా చర్యలు చేపట్టాలని వక్తలు కోరారు. కార్యక్రమంలో సర్పంచులు మోనాలిసా జగదీష్ తహసిల్దార్ నరేష్ కుమార్, ఎమ్ఆర్పిఎస్ సీనియర్ నాయకులు బెంజిమెన్ జె వీవీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, వీఆర్వోలు గ్రామస్తులు ఆర్డిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉల్లెకెర నీటి సమస్యను పరిష్కరించాలి

- మహిళలు ఎంపిపిని కోరగా వెంటనే బోర్‌వెల్‌ను తెప్పించి తవ్వకానికి ఏర్పాటు

అగళి, జూన్ 19 ప్రభాతవార్త



నీటి సమస్యను మహిళలు ఎంపిపిని అడుగుతున్న దృశ్యం



వెంటనే బోర్‌వెల్‌ను తెప్పించిన ఎంపిపి తదితరులు

మండల పరిధిలోని ఉల్లెకెర గ్రామంలో నీరు లేక మహిళలు 20 రోజులుగా పాట్లుపడుతుంటే, ఎంపిపి రేణుకా కామరాజుతోపాటు సర్పంచు రామకృష్ణప్ప, ఎంపిటిసి సురేష్ నీటి సమస్యను తీర్చాలని అడగగా వెంటనే స్పందించిన ఎంపిపి బోర్‌వెల్‌ను తెప్పించి పూజ చేసి బోర్ తవ్వకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భూతరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విన్సెంట్ ఫెర్ర్ వర్ధంతి



వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఆర్డిటి ఏరియా టీం లీడర్ తదితరులు

అగళి, జూన్ 19 ప్రభాతవార్త

మారుమూల ప్రాంతాల్లో, పేదల జీవితాల్లో విద్య, వైద్య, వ్యవసాయ రంగానికి విన్సెంట్ ఫెర్రర్ చేసిన కృషి అభినందనీయమని ఆర్డిటి రొళ్ల ఏరియా టీం లీడర్ ఓబులేసు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రొళ్ల ఉన్నత పాఠశాలలో విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో అన్ని రంగాల అభివృద్ధికి విన్సెంట్ ఫెర్రర్ విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డప్ప మాట్లాడుతూ.. విద్యా రంగంలో పాఠశాలల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనంతరం హైస్కూల్‌లో ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్డిటి సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం

కంబదూరు, జూన్ 19, ప్రభాతవార్త

కంబదూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నేడు సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపిడిఓ సూర్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో మీడియా కు తెలిపారు .కావున మండలం లోని సర్పంచ్ లు,ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖలకు చెందిన అధికారులందరూ, ప్రజా సమస్యలపై చర్చించడానికోసం నివేదికలతో రావాలని ఆయన కోరారు .

05ATP19_05ATP19.qxd 19-06-2025 PM 11:37 Page 1



## 24 గంటల్లో ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- మున్సిపల్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే జె.సి



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

24 గంటల్లో ప్రజా సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశించారు. గురువారం సాయంత్రం నందలపాడు, జూటూరు కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటించారు. వార్డులో తలెత్తిన పలు సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తాగునీరు దుర్వాసన వస్తోందని, వీధిలైట్లు సరిగ్గా పనిచేయడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో 33వవార్డు కౌన్సిలర్ విజయ్‌కుమార్, 34వ వార్డు ఇంచార్జ్ జిల్లా వాణిజ్య విభాగం ఆర్గనైజర్ సెక్రటరీ పావురాల శీనయ్య. తెలుగుదేశం నాయకులు గూడా రంగనాథ. మధు. రాజారెడ్డి. మౌళి, 272 బూత్ ఇన్‌చార్జ్ సూరి, స్టోర్ డీలర్ పుల్లయ్య. కౌన్సిలర్లు, జె.సి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ థియేటర్ యాజమాన్యానికి తాఖీదు

తాడిపత్రి, జూన్ 19, ప్రభాతవార్త



ఎస్వీ సినిమా థియేటర్

పట్టణంలోని పోలీసు స్టేషన్ పక్కన ఉన్న ఎస్వీ సినిమా థియేటర్ యాజమన్యానికి తాడిపత్రి తహసీల్దార్ రజాక్ వలి ఇటీవల తాఖీదునివ్వడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. తాడిపత్రి పట్టణానికి చెందిన సుంకన్న అనే సినిమా ప్రేక్షకుడు సినిమా వీక్షణకు వెళ్లినప్పుడు ఎస్వీ థియేటర్‌లో నిబంధనలకు విరుద్ధంగా టికెట్లు విక్రయిస్తున్నారని, వాహనాలకు పార్కింగ్ రుసుము వసూలు చేస్తున్నారని, సినిమా థియేటర్‌లో శుభ్రత పాటించడం లేదని, తినుబండారాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం, సదరు సమస్యలను ఉటంకిస్తూ పలు దినపత్రికల్లో కథనాలు ప్రచురితమవడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన శుక్రవారం తమ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని తాఖీదు ఇచ్చినట్లు తహసీల్దార్ వివరించారు. ప్రశ్నించేవారు, ఫిర్యాదు చేసేవారు ఎవరూ లేరనే ఉద్దేశంతోనే కొందరు సినిమా థియేటర్ల యజమానులు ప్రేక్షకుల సౌలభ్యాన్ని పట్టించుకోకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని, అధికారులు దృష్టి సారిస్తేనే వినోదం కోసం థియేటర్లకు వచ్చే ప్రేక్షకులు వినోదాన్ని సక్రమంగా ఆస్వాదించగలరని బాధితుడు, ఫిర్యాదుదారుడు సుంకన్న ఈ సందర్భంగా పేర్కొనడం గమనార్హం.

## పనుల నాణ్యతను పరిశీలించిన సెంట్రల్ టీం



పనులపై ఆరా తీస్తున్న అధికారులు

యల్లనూరు, జూన్ 19 ప్రభాతవార్త

మండలంలోని చింతకాయమంద, మల్లాగుండ్ల పంచాయతీలో దాదాపు 2 కోట్ల రూపాయలతో చేసిన ఉపాధి పనులు, ఆర్అండ్‌బి రోడ్లను గురువారం సెంట్రల్ టీం ఎన్ఆర్ఇజిఎస్ పిఐ సభినిత దాస్, నాబార్డ్ కాన్సిలెంట్ వెంకటేశ్వరన్ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జరిగిన పనులు నాణ్యతగా వున్నాయా లేదా అని పరిశించారు. ఉపాధి పనులకు సంబంధించి హార్టికల్చర్ ఫారం ఫండ్స్, ఆర్అండ్‌బి రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ శివప్రసాద్, పిడి సలీంబాష, ఏపిడి పుల్లారెడ్డి. ఎంపిడిఒ కరుణసాగర్. ఇసి సత్యబాబు. టెక్నికల్ అసిస్టెంట్లు జయరాం, పుల్లయ్యస్వామి, హరనాథ్‌రెడ్డి. ఫీల్డ్ అసిస్టెంట్లు వెంకటరామిరెడ్డి, మనోహర్. తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన




సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

యల్లనూరు, జూన్ 19 ప్రభాతవార్త

జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సైబర్ సురక్ష (మన భద్రత మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని వెన్నపూసపల్లి, తిమ్మంపల్లి, సింగవరం, కల్లూరు, గొడ్డుమర్రి, కొడవండ్లపల్లి గ్రామాల్లో సైబర్ మోసాలపై సిఐ సత్యబాబు ప్రజలకు అవగాహన కల్పించారు. డిజిటల్ వాహనాల ద్వారా సైబర్ నేరాలు నిరోధించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నిరక్షరాస్యులకు సైతం అర్థమయ్యేలా డిజిటల్ వాహనాల ద్వారా అవగాహన కల్పించారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్టు, ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్, క్రిప్టో, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్, డెబిట్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్, యుపిఐ ఫ్రాడ్, పార్ట్ టైం జాబ్, టాస్క్, జాబ్ ఫ్రాడ్, ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్‌పై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు ప్రదర్శిస్తూ వివరించారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి, సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో సిఐ ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజీవ్ కాలనీ సర్పంచ్ భర్త

అనంతపురం రూరల్,జూన్ 19 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాజీవ్ కాలనీ పంచాయతీ సర్పంచ్ ఆశాబి భర్త, వైయస్సార్సీపీ సీనియర్ నాయకుడు హుస్సేన్ గుంటూరు సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. హుస్సేన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, ఎంపీటీసీలు,స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురైయ్యారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హుస్సేన్.

## మాజీ సిఎంను కలిసిన ఫయాజ్‌బాష

తాడిపత్రిటౌన్, జూన్ 19 ప్రభాతవార్త



మాజీ సిఎం జగన్‌ను కలిసిన ఫయాజ్‌బాష

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో తాడిపత్రికి చెందిన వైసిపి మైనార్టీ విభాగం రాష్ట్ర నేత ఫయాజ్‌బాష మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాడిపత్రి రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో కార్యకర్తలకు అండగా వుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించినట్లు ఫయాజ్‌బాష తెలిపారు.

## దళితులపై దాడులను అరికట్టాలని కలెక్టర్‌కు వినతి

తాడిపత్రిటౌన్, జూన్ 19 ప్రభాతవార్త



కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న రామాంజనేయులు

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని తాడిపత్రి పట్టణానికి చెందిన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పిఎం రామాంజనేయులు గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. కావునా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి దళిత సామాజిక వర్గానికి అండగా వుండి బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం చేయాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## మేజర్ ఇరిగేషన్‌లో మైనర్ సమస్యలు

-డిస్ట్రిబ్యూషన్ స్వెటర్లు బాగు చేయండి

- సర్వసభ్య సమావేశంలో యర్రగుంట్లపల్లి సర్పంచు యుగంధర్




మండల సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

మేజర్ ఇరిగేషన్‌లో మైనర్ సమస్యలు అధికంగా వున్నట్టు తెలుస్తుంది. గురువారం తాడిపత్రి పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి సరస్వతి, ఎంపిడిఒ పజిల్‌బాష ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో గ్రామీణ ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా వుందని అధికారులకు తెలియచేశారు. సమావేశంలో యర్రగుంటపల్లి సర్పంచు యుగంధర్ మాట్లాడుతూ మేజర్ ఇరిగేషన్‌లో సమస్యలు ఎక్కువగా వున్నాయని తాడిపత్రి నియోజకవర్గంలో 32 వేల ఎకరాలు మేజర్ ఇరిగేషన్ పరిధిలోకి వస్తాయని పంటలు సాగు చేసే కాలం మొదలైందని తాడిపత్రి బ్రాంచ్ కెనాల్ కింద వున్న డిస్ట్రిబ్యూషన్ స్వెటర్లు బాగు చేయకపోతే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని సంబంధిత అధికారులు వెంటనే డిస్ట్రిబ్యూషన్స్ స్వెటర్లు బాగు చేయాలని జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించారని తెలిపారు. సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మైనర్ ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ నియోజకవర్గంగా వ్యాప్తంగా ఐదు చెరువులు వున్నట్లు వాటిలో నీరు పూర్తిగా లేనట్లు వెల్లడించారు. అయితే మేజర్ ఇరిగేషన్ అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం.

## చీనీ చెట్లు నరికివేత



నరికివేసిన చీనీ చెట్లను పరిశీలిస్తున్న దృశ్యం

పుట్లూరు, జూన్ 19 ప్రభాతవార్త

మండలంలోని గోపురాజుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణరెడ్డికి చెందిన 25 చీనీ చెట్లను బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నరికివేశారు. గురువారం ఉదయం నారాయణరెడ్డి తన చీనీ మొక్కలకు నీటిని వదలడానికి వెళ్ళగా చీనీ మొక్కలు నరికి వేతకు గురయినట్లు గమనించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ సత్యబాబు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ రప్పించి పరిసరాలు పరిశీలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సత్యబాబు తెలిపారు.

## కొలువులేదని తనువు చాలించిన యువకుడు



హుస్సేన్‌బాష (ఫైల్‌ఫోటో)

తాడిపత్రిటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

చదువుకు తగ్గ ఉద్యోగం రాలేదని ఓ యువకుడు తనువు చాలించిన ఘటన తాడిపత్రిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు గన్నెవారిపల్లి కాలనీకి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఇమాంహుస్సేన్, సాబీరాల కుమారుడు హుస్సేన్‌బాషా (25) నాలుగేళ్ల క్రితం ఐటిఐ పూర్తి చేశాడు. ఐటిఐ పూర్తి చేసిన అనంతరం ప్లంబర్‌గా గుత్తి రైల్వేస్టేషన్‌లో అపరెంటిషిప్ పూర్తి చేశారు. అయినా ఉద్యోగం రాకపోవడంతో మునస్థాపానికి గురయ్యాడు. ఉద్యోగం రాకపోయినా సీటుకవర్లు కుట్టే దుకాణం కూడా పెట్టిస్తామని తల్లిదండ్రులు చెప్పారని, అయినప్పటికీ చదువుకు తగ్గట్టు ఉద్యోగం రాకపోవడంతో మనస్థాపానికి గురై పుట్లూరు గేటు సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకునాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

18 సంవత్సరాలు నిండిన

## ప్రతి ఒక్కరికి ఓటు హక్కు

శింగనమల, జూన్ 19 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని తహశీల్దారు శేషారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో నియోజకవర్గంలోని అఖిలపక్ష పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పోలింగ్ బూతులు, ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల విషయంపై రాజకీయ పార్టీలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇడిటి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెన్నప్ప యాదవ్, మండల కార్యదర్శి మధు యాదవ్, తెలుగుదేశం పార్టీ తరుపున ఎం.ఆదినారాయణ, వైఎస్ఆర్‌సిపి తరుపున ఎన్‌వి.నారాయణలు పాల్గొన్నారు.

## వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన సాకే శైలజానాథ్, ఆలూరు సాంబశివారెడ్డి



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సాకే శైలజానాథ్, ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జూన్ 19 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సిపి క్యాంపు కార్యాలయంలో శింగనమల నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, శైలజానాథ్ తనయుడు డా.సాకే రుత్విక్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి వేడుకలు



విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

నల్లమాడ జూన్ 19 ప్రభాతవార్త

స్థానిక ఆర్డీటీ కార్యాలయంలో ఏటీఎల్ వన్నూరప్ప ఆధ్వర్యంలో గురువారం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 19వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆర్డీటీ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ అధిక జనాభా కలిగిన భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో పేదలను గుర్తించి ధనవంతులతో పాటు ఆర్థికంగా ఎదగడానికి ఆర్థిక, సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఆర్డీటీ వ్యవస్థాపకులు దివంగత ఫాదర్ ఫెర్రర్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ సీఓలు శ్రీనివాసులు, వెంగాంజనేయులు, ఆర్డీటీ సిబ్బంది, గ్రామస్తులు పేపర్ చంద్ర, నరసింహులు, గంగాద్రి, నారాయణస్వామీ తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న దృశ్యం

నల్లమాడ జూన్ 19 ప్రభాతవార్త,

మండల పరిధిలోని దొన్నికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఈయేడు మొదటి మూడు స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన ముగ్గురు విద్యార్థినులకు గురువారం నగదు ప్రోత్సాహకాలు అందించారు.

దొన్నికోట చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కేశవరెడ్డి పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన మహితశ్రీకి రూ.5వేలు, ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన శ్రావణికి రూ.2500లు, తృతీయ స్థానంలో నిలిచిన నందినికు రూ.1500లను అందజేశారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడతూ ముమ్మందు పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయసహకరాలు అందజేస్తానని, ప్రతి ఏడాది 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనభర్చిన విద్యార్థులకు తనవంతు సహాయం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వెంకటరమణ, గంగులప్ప, తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం లబ్ధిదారుల సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

తనకల్లు, జూన్ 19 ప్రభాతవార్త

తనకల్లు మండలం బాలసముద్రం పంచాయతీలోని ప్రైవేటు పాఠశాలల్లో గురువారం తల్లికి వందనం లబ్దిదారులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుయువత మండలాధ్యక్షుడు కావడి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2024 సంవత్సరంలో ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన తల్లికి వందనం పథకాన్ని ఒక పండుగ వాతావరణంలో ఈ నెల 12వతేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌లు ఇంటిలో ఎంతమంది చదివే పిల్లలు వుంటే అంతమందికి ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో పిల్లల భవిష్యత్తు బాగుండాలి వారు చదువుకుని మంచి ప్రయోజకులు కావాలన్న ఉద్దేశ్యంతో తల్లుల ఖాతాలకు 13 వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరిగిందన్నారు. దీంతో విద్యార్థుల తల్లులు సంబరాలు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత మండల అధ్యక్షుడు కావిడి ప్రవీణ్‌కుమార్, బాగేపల్లి అశోక్, షేక్‌మబ్బాష, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, పురుషోత్తంరెడ్డి, తలమర్ల పవన్‌కుమార్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ల సమావేశం



డీలర్లతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం తాడిపత్రి మండల చౌకదాన్యపు డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ తహశీల్దార్ సోమశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క డీలర్ ప్రతి నెలా 1వ తేదీ ఉదయం 6 గంటలకు రేషన్ పంపిణీ ప్రారంభించాలన్నారు. ప్రతి ఒక్కరు తప్పక ఈకెవైసి చేయించుకునేలా తెలియచేయాలన్నారు. అలాగే ఖచ్చితమైన తూకంతో ప్రజలకు సరుకులు పంపిణీ చేయాలని ఆయన డీలర్లకు తెలియచేశారు. ఈ సమావేశంలో ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ ఇన్‌చార్జ్ శ్రీరాములు, సిఎస్‌డిటి మల్లేష్‌ప్రసాద్, డీలర్లు పాల్గొన్నారు.

## ఫాదర్ ఇన్సెంట్ ఫెర్రర్‌కు ఘన నివాళి

తలుపుల, జూన్ 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఓబుల రెడ్డిపల్లి గ్రామంలో బస్టాండ్ మూడు రోడ్ల కూడలి వద్ద ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 16 వ వర్ధంతి వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి, ఓ లక్ష్మన్న, ఆర్ డి టి వికలాంగుల అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ రాయలసీమలో చాలా వెనుకబడిన అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో 1969 లో ఆర్డిటిని స్థాపించి, పేద,బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధి వైపు తీసుకుపోయేందుకు ఎంతో కృషి చేశారన్నారు. పేదలకు పక్కా గృహాలు, చదువు, వైద్యము వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు అండగా నిలిచారు. దీంతో జిల్లాలోని ప్రజలు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కు గుండెల్లో గుడి కట్టుకున్నారు. అనంతరం పులిగిండ్లపల్లి ఎస్సీ కాలనీకి చెందిన కొంతమంది గ్రూపు సభ్యులు గుప్పెడు కార్యక్రమం ద్వారా బియ్యాన్ని సేకరించి ఓబుల రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంధుడైన గంగన్నకు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎక్కడ శానిటేషన్ సమస్య తలెత్తకుండా చూడాలి

- పంచాయతీ కార్మికులకు తెలిపిన కార్యదర్శి.



కార్మికులతో రోడ్లు శుభ్రం చేయిస్తున్న కార్యదర్శి

అనంతపురం రూరల్, జూన్ 19 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రుద్రంపేటగ్రామపంచాయతీలో ఎక్కడ శానిటేషన్ సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసి, ప్రతిరోజు ఇంటి ఇంటికి పోయి తడి పొడి చెత్త సేకరించి గ్రామంలోని వీధుల్లో ఎక్కడా చెత్త నిలువ ఉంచకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ పంచాయతీలోని కార్మికులకు కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లాతెలియజేశారు. గురువారం రుద్రంపేట పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి హిదయాతుల్లా కార్మికులకు చెత్త సేకరణ పరులను పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలం మండలంలో రుద్రంపేట గ్రామపంచాయతీ జనాభాపరంగా పెద్ద పంచాయతీ కావున గ్రామంలో ఎక్కడ శానిటేషన్ సమస్య తలెత్తకుండా చూసుకోవలసిన బాధ్యత పంచాయతీ కార్మికులుగా మీపై ఉందని కావున గ్రామంలో ప్రతిరోజు డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయడంతో పాటు ఇంటింటికి వెళ్లి ప్రజల నుంచి తడి పొడి చెత్తను సేకరించి ఆ చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి గ్రామాన్ని పరిశుభ్ర గ్రామంగా ఉంచాలని అయన పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ

ఓబులదేవరచెరువు, జూన్ 19, ప్రభాతవార్త



రోగులకు పండ్లు అందజేస్తున్న నాగవేణి

టిడిపి మహిళా నాయకురాలు, జిల్లా వాల్మీకి సంఘం మహిళ విభాగ ఉపాధ్యక్షురాలు మిట్టపల్లి నాగవేణి జన్మదిన సందర్భంగా గురువారం రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా రోగులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో రోగులకు పాలు బ్రెడ్లు లను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ఫెర్రర్ వర్ధంతి వేడుకలు



ఫెరర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఆర్ డి టి సిబ్బంది

నల్లచెరువు జూన్ 19, ప్రభాతవార్త

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాత్నాలపల్లి నందు వింటెన్స్ ఫెరర్ విగ్రహం దగ్గర రీజినల్ డైరెక్టర్ రఘురాం. ఏటిఎల్ సుకన్య, హాజరై, వింటెన్స్ ఫెరర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ రఘురాం మాట్లాడుతూ కరువు నేలకు అపన్న హస్తం అందించిన మహనీయుడు 1920. ఏప్రిల్ 9.న స్పైన్ లో జన్మించి నిరుపేద గ్రామాలను దత్తత తీసుకోవాలని. ప్రజలకు సేవ చేయాలని తపనతో 1952 లో భారతదేశమునకు సందర్శించి 1969 నాడు అనంతపురం జిల్లాలో అడుగుపెట్టి ఆర్ డి టి సంస్థను ఏర్పాటు చేసి. ఆయన సేవా కార్యక్రమాలు ప్రారంభించారని జిల్లాలోని స్థిరపడి ఎందరో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి ప్రజల హృదయాల్లో తిరస్థాయి నిలిచిపోయి సేవా కార్యక్రమాలు చేపట్టారని 2009లో స్వర్గస్తులైనారని వారి ఆత్మ శాంతికి ప్రతి ఒక్కరు నిరాజనం పలకాలని తెలిపారు.

## ఫిజియోథెరపీ పై అవగాహన



ఫిజియోథెరపీ పై అవగాహన కల్పిస్తున్న రమేష్.

నల్లచెరువు జూన్ 19 ప్రభాతవార్త

మండలం కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయం నందు ఎంపీడీవో రఘునాథ్ గుప్త ఆధ్వర్యంలో వైద్య అధికారి రమేష్ ఫిజియోథెరపీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఫిజియోథెరపీ పై అన్ని శాఖ అధికారులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వైద్య అధికారులు రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్లు ను ఎక్కువ గా వాడటం వల్ల కలిగే అనర్థాలను వివరించారు సెల్ఫోన్ లను ప్రతి ఒక్కరూ తప్పకుండా ఎడమవైపు నందు ఉంచుకుంటే 50 బ్రెయిన్ ట్యూమర్ రాకుండా మనిషికి కంట్రోల్ చేస్తుందని అనంతరం కీళ్ల నొప్పులు పై 10 రకాల వ్యాయామాలు చేయించారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

